## పోడు వ్యవసాయంతో
# అంతరించిపోతున్న అడవులు

- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ఇంకిపోతున్న భూగర్భ జలాలు
- అడవికి నిప్పు..వన్య జీవరాశులకు ముప్పు








**మహాముత్తారం ఫిబ్రవరి23 నవభూమి:** మహాముత్తారానికి పూర్వం పేరు అడవి ముత్తారం, పచ్చని అడవులతో కళకళలాడే ప్రకృతికి పుట్టినిల్లు, వాగులు వంకలతో పక్షుల కిలకిల రావాలతో మండలంలోని పల్లెలు మురిసిపోతుంటాయి. అనేక రకాల చిన్న పెద్ద జంతువులు సైతం తలదాచుకునే కారడివి మహాముత్తారం మండలంలో ఉండేది. కానీ ఇప్పుడు పచ్చని అడవి లేదు, పక్షులు లేవు జంతువులు లేవు, మానవుడి నాగరికతలో భాగంగా పోడు వ్యవసాయంతో అటవీ అంతా అంతరించిపోయింది, జీవవైవిధ్యం దెబ్బ తిన్నది. అడవిలో నివాసం ఉంటూ ఆహారాన్ని తినే జంతువులు, పక్షులు అడవులు లేక పోవడం వలన గ్రామాలలోకి వచ్చి ఆహారాన్ని సంపాదించుకునే క్రమంలో ప్రమాదాలకు గురై చనిపోతున్నాయి. మానవుడు చేస్తున్న ప్రకృతి విధ్వంసాన్ని మనం ప్రత్యక్షంగా చూస్తున్నాము. ఇది మన ఒక్క మండలంలో జరిగే కథ కాదు భారతదేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొన్నది. బడిలో పుస్తకంలో చదువుకున్నట్లుగా చెట్ల వలన వర్షాలు పడతాయి అనే ఒక్క లాభం మనందరికీ తెలుసు కానీ చెట్లు లేకపోతే లక్ష నష్టాలు జరుగుతాయని నిరక్షరాశులతో పాటు అక్షరాశులకు కూడా తెలియటం లేదు. మొక్కలు నాటాలి చెట్లను పెంచాలి అనే నినాదం కాగితాలకు మాత్రమే పరిమితమైంది కారణం అడవులు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. భూగర్భ జలాలు ఇంకిపోయి, భూతాపం పెరిగి విపరీతమైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కార్బన్డయాక్సైడ్ శాతం పెరుగుతుంది ఆక్సిజన్ శాతం తగ్గుతుంది. మానవుడి రోగాలకు కారణం తను కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కుంటున్నాడు అనేది అక్షరాల సత్యం. ఇదంతాటిని గమనిస్తున్న ప్రకృతి ఒక్కోసారి కొన్ని ప్రాంతాల్లో విలయ తాండవం చేస్తున్న సంఘటనలను మనం కళ్లారా చూస్తున్నాము. ఇకనైనా మానవుడు మేలుకొంటాడని ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుతాడని, మూగజీవాల రక్షణే తన రక్షణగా భావిస్తాడని ప్రకృతి మాత కోరుతుంది.





నవభూమి
వరంగల్
అనుబంధం
24 ఫిబ్రవరి,2025 సోమవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in


## భూపాలపల్లి హత్య కేసును
# ఛేదించిన పోలీసులు

- రాజ లింగమూర్తి హత్య కేసులో మొత్తం 10 మంది నిందితులు
- ఏడుగురి అరెస్ట్,పరారీలో ముగ్గురు,
- ఏ 8గా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు
- భూతగాదాలే హత్యకు కారణం
- వివరాలు వెల్లడించిన భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి,ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన హత్య కేసును పోలీసులు ఛేధించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త రాజ లింగమూర్తి హత్య కేసులో పది మందిపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదివారం రోజున విలేకరుల సమావేశంలో వెల్లడించారు.నాగవెల్లి రాజ లింగమూర్తిని హత్య చేసిన ఘటనలో 10 మందిపై కేసు నమోదు కాగా, ఏడుగురు అయిన రేణిగుంట్ల సంజీవ్,పింగిలి సేమంత్,మోరే కుమార్,కొత్తూరు కిరణ్,రేణిగుంట్ల కొమురయ్య,దాసరపు కృష్ణ,రేణిగుంట్ల సాంబయ్య ను అరెస్టు చేశామని వెల్లడించారు.అలాగే మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు,పుల్ల నరేష్,పుల్ల సురేష్ లు పరారీలో ఉన్నారని పేర్కొన్నారు.అయితే కరం భూమి విషయంలో తలెత్తిన తగాదా తో నిందితులు రాజ లింగమూర్తి ని కత్తులు,ఇనుపరాడ్లతో హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు.భూ వివాదంలో హత్య జరిగినట్లు భావించి ఇంకా లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నామని,ఈ హత్యతో సంబంధం ఉన్న వారందరినీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించ నున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే వెల్లడించారు.ఈ విలేకరుల సమావేశం లో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్,చిట్యాల సీఐ మల్లేష్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి గణపురం,రేగొండ,టేకుమట్ల ఎస్ఐ లు సాంబమూర్తి,రమేష్,అశోక్,సందీప్,సుధాకర్, రాజు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు తెలుసుకొని వెంటనే
# స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



## పంచకోట రామలింగేశ్వర స్వామి కళ్యాణానికి ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక

### బిఆర్ఎస్పార్టీ చీటకోడూర్ గ్రామఅధ్యక్షులు ఓంటేరు.శ్రీనివాస్ రెడ్డి



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 23** ఈనెల 26న మహా శివరాత్రి సంధర్బంగా శ్రీపంచకోసు రామలింగేశ్వర స్వామి కళ్యాణానికి రావాలని కోరుతూ జనగామ.ఎమ్మెల్యే పల్లా.రాజేశ్వర్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ చీటకోడూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓంటేరు శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి ఆదివారం ఆహ్వాన పత్రికను అంద జేయడం జరిగిందని తెలిపారు.ఈకార్య క్రమంలో బిఆర్ఎస్ సోషల్.మీడియా కన్వీనర్ వంగపల్లి.కుమార్,చీట కోడూర్ గ్రామ మాజీ సర్పంచ్లు ఎల్లబోయిన.కొమురయ్య, చినిపెల్లి.శ్రీలత, జిల్లా నాయకులు మాశెట్టి వెంకన్నతో పాటు తదితరులుపాల్గొన్నారు.

## ఆదర్శనగర్ కాలనీలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**కాటారం,ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రచారంలో భాగంగా ఆదివారం రోజున కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ నగర్ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టభద్రులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలని పట్టభద్రులను కోరారు.ఈ కార్య క్రమంలో కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయని శ్రీనివాస్,మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్, నాయకులు ఆత్మకూరి కుమార్,సింగిరెడ్డి మదూకర్,చిలువేరి రూపేష్,మారుపాక రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ విషయాలు గుర్తుకు తెచ్చుకుని బండి సంజయ్ ఎమోషనల్

**వరంగల్ నవభూమి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజల పక్షాన, ఉపాధ్యాయుల కోసం ఏనాడైనా ఉద్యమాలు చేశారా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. తాము ప్రజల కోసం ఉద్యమాలు చేశాం, లాఠీ దెబ్బలు తిన్నామని గుర్తుచేశారు. అయినా బీజేపీకి ప్రజలు ఓట్లు వేయలేదు... ఎన్నికల్లో గెలిపించలేదని చెప్పారు. పేద ప్రజల సమస్యల కోసం ఎందుకు పని చేయాలని బీజేపీ కార్యకర్తలు తమను ప్రశ్నిస్తున్నారని బండి సంజయ్ కుమార్ చెప్పారు.అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ సారి బీజేపీ బలపర్చిన వారికి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేస్తే ఏమి వచ్చిందని నిలదీశారు. ఇవాళ(ఆదివారం) బండి సంజయ్ వరంగల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... రేవంత్ ప్రభుత్వం రేషన్ కార్డు, ఇల్లు ఇచ్చిందా అని ప్రశ్నించారు. మరి ఎందుకు కాంగ్రెస్‌కు ఓటు వేస్తున్నారని అడిగారు. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారికే ఓటు వేయాలని.. కొమ్ముకాస్తున్న వారికి ఓటు వేయద్దని అన్నారు. ఓటమి భయంతో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం కోసం వస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నేతలు మాయ మాటలు విని మోసపోవద్దని బండి సంజయ్ తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సంతోషం వ్యక్తం చేసిన పూర్వ విద్యార్థులు
- ఆనాటి ఉపాధ్యాయులు గుర్తించి సత్కారం చేసి,జ్ఞాపికలను అందజేసిన 2004-2005 పూర్వపు విద్యార్థులు



**కాటారం,ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం రోజున 2004-2005 సంవత్సర పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఆదివారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారంలో పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని,ఈ రోజు ఒక పండుగ వాతావరణం ఏర్పడిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.కుల,మత బేధం లేకుండా,చిన్న పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఒకే వేదిక పై కలుసుకుని ఆట పాటలతో,డ్యాన్సులు,నృత్యాలతో ఉదయం నుండి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఉపాధ్యాయులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారినీ సన్మానించి వారికి మెమొంటో లను అందజేసారు.అనంతరం అందరూ పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ బోజనాలు చేసారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా సుమారుగా 70 నుండి 80 మంది స్నేహితులంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు.20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరి నొకరు పలకరించు కొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు.అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు జీవన్ రెడ్డి,రమేష్,ఏసుధాస్, మధు,గాయత్రి మేడం, శ్రీనివాస్,రఘు లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఒకే పాఠశాలలో విద్యా బుద్ధులు నేర్చుకొని నేడు వేర్వేరు రంగాల్లో వేర్వేరు చోట్ల స్థిరపడ్డ 2004-2005 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా,వారంతా ఒక్కచోట కలుసు కునేందుకు చిన్ననాడు చదువుకున్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికైంది.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి వివిధ రాష్ట్రాల తోపాటు విదేశాల్లో స్థిర పడినవారు కూడా తరలి వచ్చారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆట పాటలతో సరదాగా గడిపారు. చిన్ననాటి చిలిపి పనులు, మధుర జ్ఞాపకాలను నెమరు వేసు కున్నారు.ప్రస్తుతం వారు స్థిరపడ్డ రంగాలు,అనుభ వాలను మిత్రులతో పంచుకున్నారు.చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క పూర్వ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాద్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### రైతుల సమస్యలు తెలుసుకొని వెంటనే

# స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 23** రైతు బిడ్డకు తెలుసు రైతు కష్టాలు.ఎండుతున్న పంట పొలాలను చూసి చలించినా మాజీ మంత్రి ఎర్రబెల్లి: జిల్లాలోని పాలకుర్తి మండలం శాతపురం గ్రామం నుండి వెళ్లే 4ఎల్ కాలువలో సాగునీరు రాక చేతికి వచ్చిన పంట నీళ్లు లేక ఎండి పోతుందని,రైతులు బాధపడుతున్న క్రమంలో,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అటువైపుగా రోడ్డు మార్గంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెళ్ళుతుండగా, రైతులు తమ గోడు వెళ్ళబుచ్చుకున్నారు. వెంటనే స్పందించి వాళ్ళ సమస్య అడిగి తెలుసుకొని సంబంధింత అధికారులతో ఫోన్లో మాట్లాడి రెండు, మూడు రోజుల్లో నీళ్లు వచ్చేలా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ..పాలకుర్తి నియోజకవర్గం ఎండాకాలం కూడా చెరువులు మత్తడి పడేవని కాంగ్రెస్

### మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



వస్తేనే కష్టాలు తప్పవని అన్నారు,ఈ కెనాల్ ధ్వారా దాదాపు పాలకుర్తి నియోజకవర్గం లో సుమారు 1000 ఎకరాల పైచీలుకు పంట సాగుబాటు అవుతుందని అని అన్నారు, తక్షణమే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రెండు,మూడు రోజులలో వాటర్ విడుదల చేయాలని కోరారు.వారివెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,ఎఫ్ఎస్సి వైస్ ఛైర్మన్ కారుపోతుల వేణు, మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బీరెల్లి రవి వర్మ, లకావత్ వెంకట్ నాయక్, మహేందర్ నాయక్,గ్రామస్తులు బానోతు కిషన్ నాయక్, బానోతు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ మెడల్ విజేత అంజయ్యకు తెలంగాణ డీజీపీ ప్రత్యేక అభినందనలు



**మహబూబాబాద్ టౌన్ ఫిబ్రవరి 23, నవభూమి:** 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీస్ విభాగానికి ప్రాతినిధ్యం వహించిన అంజయ్య ప్రతిభను ప్రదర్శించి సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ నెల 10 నుంచి 15 తేదీ వరకు ఝార్కండ్‌లోని రాంచీ నగరంలో జరిగిన ఈ పోటీల్లో, ఆంటీ సబటేజ్ చెక్ - రూమ్ సర్చ్ విభాగంలో అంజయ్య తెలంగాణ తరఫున పోటీకి దిగాడు.ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ (ఐఐటీఏ)లో ఎస్పీ రామకృష్ణ ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు శిక్షణ పొందిన అంజయ్య, వీవీఐపీ, వీఐపీ నివాసాల్లో హానికర వస్తువుల తాలూకు తనిఖీల్లో అద్భుత ప్రదర్శన చేశాడు.ఈ సందర్భంగా అంజయ్యను తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. అతని కృషిని ప్రశంసించిన డీజీపీ, పోలీస్ విభాగంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ ఘనత తెలంగాణ పోలీస్ విభాగానికి గర్వకారణమని, భవిష్యత్తులో మరింత మందిని ప్రోత్సహించేందుకు ఈ విజయాలు స్ఫూర్తినిస్తాయని ఉన్నతాధికారులు తెలిపారు.

# ప్రతీ ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలి

## పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్

**తొర్రూరు, నవభూమి :** సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని కలిగి ఉండాలని తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు. తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవనంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన యువకులు రక్తదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, ఆపద సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు రక్తం ఎంతో అవసరం అవుతుందన్నారు. యువత, స్వచ్ఛంద సంస్థలు చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలు ప్రజల బాగు కోసమేనని, ప్రజలను అభివృద్ధికి తీసుకురావడమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, కాకిరాల అభిమానులు, పలు గ్రామాల నాయకులు తదితరులు, పాల్గొన్నారు.








# గురుకులాల ప్రవేశ పరీక్షల నిర్వహణ ప్రశాంతం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమి** సాంఘికసంక్షేమ గురుకులాల్లోనీవిద్యార్థులు చేరేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.ఆదివారం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖ అధికారి విక్రమ్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆదేశాలతో గురుకులాల ప్రవేశపరీక్షను ప్రశాంతంగా నిర్వహించారు.జిల్లాలోనీ గురుకులాలలో ప్రవేశం కొరకు 6,7,8,9 తరగతులలో విద్యార్థుల ఎంపిక కొరకు 9 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.గురుకులంలో చేరేందుకు 1865 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 14 మంది దరఖాస్తులను తిరస్కరి%శీ%చగా 51మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు తెలిపారు.విద్యార్థుల ప్రవేశాల కొరకు జనగామ జిల్లాలోనీ 9 కేంద్రాలను ఏర్పాటు చేయగా పట్టణ మున్సిపల్ పరిధిలో 3, బచ్చన్నపేట మండలంలో 2, కరుణపురంలో 2 కేంద్రాలు కొడకండ్లలో1జఫర్ గఢ్లో1పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసిన్నట్లు వివరించారు.ఈ గురుకులంలో చేరేందుకు ప్రవేశ పరీక్షలకు 1800 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 97శాతం హాజరు నమోదైనట్లు వివరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 23** నూతన వధూవరులను మాజీఉపముఖ్య మంత్రి, స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే, కడియం శ్రీహరి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివారం పలు ప్రాంతాల్లో నిర్వహించిన నూతన వధూవరుల కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా.హాజరైనట్టు తెలిపారు వర్ధన్నపేట నియోజక వర్గంలోని ఇల్లంద లక్ష్మి గార్డెన్స్లో జరిగిన జఫర్ గడ్ మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన మొగులగాని కుమారస్వామి కుమారుని వివాహమహొత్సవ%శీ%, ఉర్సు గుట్టలోని పల్లం కాన్వెన్షన్లో జరిగిన స్టేషన్ ఘనపూర్ మండలం మీదికొండ గ్రామానికి చెందిన చిలువేరు చిన్న కొమురయ్య కుమారుని వివాహా వేడుక,హంటర్ రోడ్డులోని శ్రీకాన్వెన్షన్లో జరిగిన 9వ డివిజన్ కార్పొరేటర్ చీకటి ఆనంద్ కుమార్తె వివాహా మహొత్సవ%శీ%,వడ్డేపల్లి వంద ఫీట్ల రోడ్డులోని పీజీఆర్ గార్డెన్స్లో జరిగిన మాజీ కార్పొరేటర్ పుప్పాల ప్రభాకర్ కుమారుని వివాహా వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తెలిపారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాయపర్తి రాజరాజేశ్వరుడి ఆలయ అభివృద్ధికి 25000 విరాళం అందించిన బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి ఫిబ్రవరి 23 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలోని,విశిష్ట చరిత్ర కలిగిన ప్రముఖ శైవ స్వయంభు శ్రీ రాజరాజేశ్వరుడి ఆలయంలో స్వామివారి కళ్యాణ మహొత్సవ%శీ% సందర్భంగా..స్థానిక గ్రామస్తులు,ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలువగా,ఉత్సవ ఏర్పాట్లకు మరియు ఆలయ అభివృద్ధికి రూ,,25000 విరాళంగా అందించిన.మాజీ టిపిసిసి కార్యదర్శి "బిల్లా సుధీర్ రెడ్డి స్థానిక ప్రజలు మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఆలయంలో జరగనున్న ఉత్సవంలో అతిథులుగా పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతుబి సుమారు 250 సంవత్సరాలు చరిత్ర కలిగిన శివాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులపై తప్పక ఉందన్నారు, ఆలయ అభివృద్ధికి సహకరించడం చాలా సంతోషంగా ఉందని,ఇంకా దాతలు ముందుకు వచ్చి,ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోబందెల బాలరాజు,మాచర్ల పరమేష్,గాజుల కరుణాకర్, గారె కుమార్,బొమ్మెర మల్లయ్య గార బిక్షపతి,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో చోరీ ఘటన - 5 గంటల్లోనే ఛేదించిన పోలీసులు

**మహబూబాబాద్ టౌన్ ఫిబ్రవరి 23, నవభూమి:** ఆదివారం మహబూబాబాద్ పట్టణంలో చోటుచేసుకున్న చోరీ కేసును పోలీసులు సమర్థవంతంగా ఛేదించారు. మార్వాడీ బజారులో కొండ్లే సాయి ప్రసన్న అనే మహిళ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో దొంగతనం జరగడంతో, పోలీసులు కేసు నమోదు చేసి 5 గంటల వ్యవధిలోనే నిందితుణ్ణి పట్టుకున్నారు.ఆదివారం ఉదయం 10 గంటలకు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. గుర్తు తెలియని దొంగలు ఆమె ఇంట్లోకి ప్రవేశించి మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడు, రూ. 5,000 నగదును అపహరించారని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు టౌన్ పోలీసులు, సీసీఎస్ బృందాలు నాలుగు టీమ్‌లుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు.మార్వాడీ బజారులోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు, పాత నేరస్తుడైన కోట్ల ముత్యాల్ రావును గుర్తించారు. నిందితుడు దర్గా తండాలో ఉంటున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు.కోట్ల ముత్యాల్ రావు గతంలో పాల్వంచ, భద్రాచలం, ఖమ్మం, మహబూబాబాద్ ప్రాంతాల్లో దొంగతనాలు చేసి జైలుకు వెళ్లాడు. 2024లో కూడా మహబూబాబాద్ పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. జైలు నుంచి విడుదలైన తర్వాత డంపింగ్ యార్డ్‌లో కూలీగా పని చేస్తున్నా, వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో మళ్లీ చోరీలకు పాల్పడ్డాడు.నిందితుడి వద్ద నుంచి దొంగిలించిన సైకిల్, బంగారు పుస్తెల తాడు స్వాధీనపరిచుకున్నారు. వీటి మొత్తం విలువ రూ. 2,12,000.నిందితుడిని వేగంగా గుర్తించి అరెస్ట్ చేసిన మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, సీసీఎస్ ఎస్సైలు ఎస్‌కే తాహెర్ బాబా, బి. గోపి, టౌన్ ఎస్సైలు బి. విజయ్ కుమార్, కె. శివ, క్రైమ్ సిబ్బంది, సీసీఎస్ బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.మహబూబాబాద్ పోలీసులు తక్షణ చర్యలు తీసుకోవడంతో ప్రజల్లో భద్రతపై నమ్మకం మరింత పెరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.